# డివైఎఫ్ఐ జిల్లా మహాసభల పోస్టర్ ఆవిష్కరణ




**బద్వేల్,జులై29.అక్షరటైమ్స్:-** భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా 8వ మహాసభలు ఆగస్టు నెల 10,11 వ తేదీలలో జమ్మలమడుగు పట్టణంలో నిర్వహిస్తున్నామని ఈ మహాసభలను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పిలుపునిచ్చారు.బుధవారం గోపవరం మండలంలోని డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో యువకులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ డివైఎఫ్ఐ జిల్లా ఎనిమిదవ మహాసభలలో జమ్మలమడుగు పట్టణంలో వేదిక గా మొట్టమొదటిసారి జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలకు జిల్లాలో ఉన్నటువంటి నలుమూలల నుండి జిల్లా నాయకత్వం హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకత్వం హాజరవుతుందన్నారు ఈ మహాసభలలో నిరుద్యోగ యువతీ యువకుల సమస్యలు అజెండాగా రూపొందించి ఈ మహాసభలలో చర్చిస్తామని తెలిపారు.అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు నిరుద్యోగ యువతీ యువకులకు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు అందరికీ ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.యువతీ యువకుల హక్కులు సాధించాలంటే పోరాటమే మార్గమన్నారు. అలాగే దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగుల సమస్యల పైన పోరాడుతున్నటువంటి ఏకైక యువజన సంఘం డివైఎఫ్ఐ సంఘమని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి నిరుద్యోగులు యువకులు పెద్ద ఎత్తున ఈ మహాసభలకు తరలివచ్చి ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ యువజన సంఘం నాయకులు బన్నీ, రవితేజ, చందు, సురేష్, సాయి,అఖిల్,సాయి తేజ, వెంకటరత్నం,రవికుమార్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

## రెండేళ్ల పాలనపై టిడిపి ఇంటింటా ప్రచారం



**బద్వేల్,జులై29.అక్షరటైమ్స్:-** బద్వేల్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న రెండేళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా మూడో రోజు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన తల్లికి వందనం, మహిళా శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం--2, ఎన్టీఆర్ భరోసా, సూపర్ సిక్స్ తదితర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, సూచనలు తెలుసుకుని మై టీడీపీ యాప్ ద్వారా నమోదు చేశారు.15 వ వార్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మమేకమయ్యారు. వారి విద్యా పరిస్థితులు, మౌలిక వసతులు ఇతర సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం మరియు సమగ్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అమలు అవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను తీసుకువస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం కూటమి పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం: వైద్యధికారి వై.శ్రీనివాసులు





**బద్వేల్, జులై 29. అక్షరటైమ్స్:-** డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ సందర్భంగా బద్వేల్ మున్సిపాలిటీ పట్టణ ఆరోగ్య కేంద్రం సురేంద్ర నగర్ పరిధిలోని చెన్నకేశం పల్లె ఉన్నత పాఠశాల నందు వైద్యధికారి వై. శ్రీనివాసులు ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమ పుట్టకూడదు, కుట్టకూడదు అనే నినాదంతో పాఠశాల పరిసరాలు శుభ్రముగా ఉంచుకోవాలని దోమల వలన వచ్చు వ్యాధులు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోదకాలు మెదడువాపు, వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలెనన్నారు.ఈ కార్యక్రమంలో డెంగ్యూ వ్యాధి లక్షణాలు నివారణ కొరకు జాగ్రత్తలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు దోమలు నివాసము ఏర్పరచుకొను ప్రదేశాలను గురించి, లార్వా అభివృద్ధిని గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి బి.వెంగయ్య మాట్లాడుతూ రాష్ట్రీయ బాలుర స్వస్తియ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థినీ విద్యార్థులకు స్క్రీనింగ్ చేసి ఎత్తు బరువు బీపీ షుగర్ మొదలగు పరీక్షలు జరిపి ఏవైనా దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నట్లయితే మెడికల్ అధికారి దృష్టికి తీసుకొని వచ్చి వైద్యము తీసుకోవాలన్నారు. అదేవిధంగా 14 నుండి 15 సంవత్సరాల బాలికలకు గర్భాశయముఖ ద్వార కాన్సర్ నివారణ కొరకు హెచ్ పి. వి వ్యాక్సిన్ ప్రాముఖ్యతను గురించి సీజన్లో వచ్చు అంటువ్యాధుల పైన అసంక్రమ సంక్రమణ వ్యాధుల పైన బేటి బచావో బేటి పడావో మరియు బాల్య వివాహాల పైన అవగాహన కార్యక్రమము నిర్వహించారు . అనంతరం స్మాల్ కిచెన్ దర్శించి నిర్వహణ ప్రాముఖ్యతను గురించి డాక్టర్ వై శ్రీనివాసులు వివరించడమైనది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు వీరి జనార్దన్ రావు వెంకటసుబ్బయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంచలయ్య, రమణ ,ఉపాధ్యాయులు ఏ.ఎన్.ఎంలు భానుమతి ,కృష్ణవేణి ఆశా కార్యకర్త సుబ్బమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## అడవులకు పులులే రక్ష : రేంజ్ ఆఫీసర్




**మహానంది,జులై29.అక్షరటైమ్స్:-** అడవుల మనుగడ జీవవైవిధ్య పరిరక్షణలో పులుల పాత్ర కీలకమని చలమ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాగభూషణం పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ పులుల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం వన విహారయాత్రకు తీసుకెళ్లి విద్యార్థులకు పులుల సంరక్షణ గురించి వివరించారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ మాట్లాడుతూ.. పులులను సంరక్షిం చుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో పెద్దపులుల పాత్ర అత్యంత కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, ఎఫ్ ఎస్ ఓ లు విజయవర్ధన్, మద్దిలేటి స్వామి, పశు వైద్యులు డాక్టర్ శివానంద్, ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి, అటవీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**కిట,కిట లాడిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాలు**

**దేవాలయాల్లో సేవచేసిన శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు**





**నంద్యాల.జులై29.అక్షర టైమ్స్:-** నంద్యాల జిల్లాలో బొమ్మల సత్రంలో,విశ్వనగర్,నాగుల కుంట రోడ్డులో వెలసిన శ్రీ శిరిడి సాయిబాబా దేవాలయంలో భక్తుల తో కిటకిట లాడాయి .గురు పౌర్ణమి సందర్భంగా విశేషంగా జన సందడి తో అద్భుతంగా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో శ్రీ శిరిడి సాయిబాబాను విశేషంగా భక్తి - శ్రద్ధలతో పూజించటం జరిగినది. భక్తులు విశేషంగా వారి భక్తిని చాటుకున్నారు. నంద్యాల జిల్లాలో కనివిని ఎరుగని రీతిలో ఈ మందిరం చాలా అద్భుతంగా ఉండటం విశేషం. ఈ క్షేత్రాన్ని చూడటానికి భక్తులు రావడం విశేషం. ఈ క్షేత్రంలో ఉదయం నుండి సాయంత్రం వరకు కిట - కిట లాడినది. ముఖ్యంగా ఈ క్షేత్రం నందు శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల యందు ఎన్.సి.సి విద్యార్థులు,పోలీసు సిబ్బంది చురుకైన పాత్రను పోషించారు. తదుపరి క్షేత్రం లో భక్తులకు అన్నప్రసాద్ వితరణ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టడం జరిగినది. భక్తులు విశేషంగా స్వామివారిని దర్శించుకున్న తర్వాత చక్కగా అన్నప్రసాదం స్వీకరించడం జరిగినది. దేవాలయాల కమిటీ కమిటీ - సిబ్బంది అందరూ కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. శ్రీ సాయిబాబా దేవాలయాల్లో ప్రజలు,ప్రముఖులు స్వామి వారిని దర్శించుకున్నారు.స్వామివారి పల్లకి సేవలో భక్తులు అధికంగా పాల్గొన్నారు.

## రైతులందరూ జూలై 31లోపు పంటల బీమాలో నమోదు చేసుకోవాలి:ఏవో వరప్రసాద్





**కోసిగి,జూలై29.అక్షరటైమ్స్:-** రబీలో సాగు చేసిన పంటలకు రైతులు ఈ నెల 31లోగా ప్రీమియం చెల్లించి..బీమా చేయించుకోవాలని కోసిగి మండల వ్యవసాయ అధికారి ఎం.వరప్రసాద్ తెలిపారు.ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం వాటిల్లినప్పుడు ఈ బీమా ఇన్సూరెన్స్ ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా రైతులందరూ వెంటనే ఆన్ లైన్ లో పంట బీమా నమోదు పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు.

## ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు

**శ్రీ షిర్డీ సాయి మందిరంలో విశేష పూజలు.. భక్తులకు అన్నదానం**





**వేంపల్లె,జూలై29.అక్షరటైమ్స్:-** స్థానిక పట్టణంలోని శ్రీ షిర్డీ సాయి మందిరంలో గురుపూర్ణిమ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు శ్రీ షిర్డీ సాయి సేవా సమితి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శంకరమంచి ప్రసాద్ శర్మ నేతృత్వంలో శ్రీ షిర్డీ సాయిబాబా స్వామివారికి పంచామృతాభిషేకం, మహా మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని పట్టువస్త్రాలు, పుష్పమాలలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ ప్రాంగణంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించగా, సాయిబాబా నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సుమారు 1,500 మంది భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## స్వచ్ఛ రథంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి: డీడీఓ వెంకట సుబ్బయ్య



**వేంపల్లె,జూలై29.అక్షరటైమ్స్:-** ఏపీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి (డీడీఓ) వెంకట సుబ్బయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక పాతబజార్ ప్రాంతంలో స్వచ్ఛ రథాన్ని పరిశీలించిన ఆయన అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో చెత్త నిర్వహణ, పారిశుద్ధ్యంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడమే స్వచ్ఛ రథం కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్లాస్టిక్, కాగితం, ఇనుము తదితర వ్యర్థాలను తూకం వేసి, వాటి విలువకు అనుగుణంగా నిత్యావసర వస్తువులు అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ గ్రామాల పరిశుభ్రతకు సహకరించి, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా పరిశుభ్రమైన వాతావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కుళాయమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ రమణయ్య, పంచాయతీ ఈఓ కవిత, సిబ్బంది రాహుల్, విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి అభివృద్ధి కోరే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం





**కోసిగి,జూలై29.అక్షరటైమ్స్:-** అభివృద్ధి,సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యమని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధి,అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు రామిరెడ్డి,టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్తురెడ్డి లు అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రాలయం నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు 45 రోజుల పాటు"ఇంటింటికీ తెలుగుదేశం"కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం కోసిగి మండల కేంద్రంలో 9వ వార్డులో ఎన్టీఆర్ కాలనీలో ప్రతి ఇంటికీ వెళ్లి,గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతిని, కేంద్రం అందించిన సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు.సంక్షేమమే ధ్యేయంగా,అభివృద్ధి బాటలో రాష్ట్రం పయనిస్తోందని, పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు జి.జ్ఞానేష్,అరివిలి.వీరేశ్, హోలగుంద.కోసిగయ్య, వక్రాణి.వెంకటేశ్వర్లు,తోవి. రామకృష్ణ,సాతనూరు. కోసిగయ్య,టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్



**కోసిగి,జూలై29.అక్షరటైమ్స్:** కోసిగి మండల పరిధిలోని సాతనూరు గ్రామ సమీపంలోని కంప చెట్లల ప్రాంతంలో అక్రమంగా పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు కోసిగి ఎస్ఐ రమేష్ రెడ్డి తన సిబ్బందితో దాడులు నిర్వహించారు.కంప చెట్లల శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎస్ఐ రమేష్ రెడ్డి బుధవారం తన సిబ్బందితో దాడి చేసి 05 మంది వ్యక్తులను అరెస్టు చేశారు.వారి వద్ద నుండి రూ.7300/-నగదును 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.వీరిపై కేసు నమోదు చేసి,కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు.కోసిగి మండల పరిధిలో ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకాలపాలు,జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న టీడీపీ ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్,జులై29.అక్షరటైమ్స్:-** గురు పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని బద్వేలు పట్టణంలోని ఎన్జీఓ కాలనీలో ఉన్న సాయిబాబా గుడిలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో టీడీపీ ఇంచార్జి సూర్యనారాయణ రెడ్డి పాల్గొని సాయిబాబా కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు చూపే మార్గమే జీవితానికి నిజమైన దిశ అని సద్గురు శ్రీ సాయిబాబా కరుణాకటాక్షాలు బద్వేలు నియోజకవర్గం ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన క్లాస్ వన్ కాంట్రాక్టర్ గాజులపల్లె శివారెడ్డి

**కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు జెంగిటి వెంకటసుబ్బారెడ్డి**



**బద్వేల్,జులై29.అక్షరటైమ్స్:-** బద్వేల్ నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి ముందడుగు పడింది. బోవిల్లవారిపల్లె గ్రామానికి చెందిన ప్రముఖ క్లాస్ వన్ కాంట్రాక్టర్ గాజులపల్లె శివారెడ్డి బుధవారం తన 50 మంది అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి పవన్ కుమార్ ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణం నెల్లూరు రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఈ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు జెంగిటి వెంకటసుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, గాజులపల్లె శివారెడ్డికి , వారి అనుచరులకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వంగల శశిభూషణ్ రెడ్డి, వుట్టి శ్రీనివాసులు, అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, కె.వి. రమణయ్య, బొమ్మన సుబ్బరాయుడు, బొమ్మన విజయ్, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, వెంకటసుబ్బయ్య రాయల్, బిజి వేముల భాస్కర్ రెడ్డి, ఎన్.వి. సుబ్బారెడ్డి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ్యాస మహర్షి గురువులకే గురువు ఆది గురువు

**మానవాళికి విజ్ఞానాన్ని అందించిన వేద వ్యాసుడు**

**ఏపీసీసీ మీడియా చైర్మన్ డా" ఎన్.తులసి రెడ్డి**



**వేంపల్లె,జూలై29.అక్షరటైమ్స్:-** గురుపూర్ణిమ (వ్యాస పూర్ణిమ) సందర్భంగా స్థానిక పట్టణంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ వ్యాస మహర్షి గురువులకే గురువు, మానవాళికి విజ్ఞానాన్ని అందించిన ఆది గురువని కొనియాడారు. వేదాలను ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదంగా నాలుగు భాగాలుగా విభజించి మానవాళికి అందించారని తెలిపారు. మహాభారతం, శ్రీమద్భాగవతం, భగవద్గీత, అష్టాదశ పురాణాలు, బ్రహ్మసూత్రాలు వంటి మహాగ్రంథాలను రచించి సమాజానికి అమూల్యమైన జ్ఞానసంపదను అందించారని పేర్కొన్నారు. ఆషాఢ శుద్ధ పూర్ణిమ రోజున వ్యాస మహర్షి జన్మించిన సందర్భంగా ఆ రోజును వ్యాసపూర్ణిమ, గురుపూర్ణిమగా జరుపుకుంటారని, సమాజానికి జ్ఞానాన్ని అందించి సన్మార్గం చూపే ఉపాధ్యాయులు, ఆధ్యాత్మిక గురువులను గౌరవించి కృతజ్ఞతలు తెలిపే పవిత్ర దినమే గురుపూర్ణిమ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, సీనియర్ నాయకులు రామాంజనేయరెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, బద్రి, రాఘవయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యే నిజమైన విద్య

**శ్రీ చైతన్య హైస్కూల్‌లో గురుపౌర్ణిమ సందర్భంగా ఆధ్యాత్మిక విద్యా శిక్షణ ప్రారంభం**



**వేంపల్లె,జూలై29.అక్షరటైమ్స్:-** గురుపౌర్ణిమ సందర్భంగా స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్‌లో రెండు రోజుల ఆధ్యాత్మిక విద్యా శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, సేవాభావం పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బ్యాంక్ ఆఫ్ బరోడా రిటైర్డ్ సీనియర్ మేనేజర్, పిరమిడ్ జ్ఞాన దీప్తి స్పిరిచువల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ, గురువు జీవితానికి మార్గదర్శి అని అన్నారు. ప్రతిరోజూ ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెరిగి విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలు సాధించగలరని తెలిపారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం, సమయపాలన, మంచి అలవాట్లు ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, నైతిక విలువలు, క్రమశిక్షణ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమని అన్నారు. విలువలతో కూడిన విద్యే నిజమైన విద్య అని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి విలువల ఆధారిత కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ పిరమిడ్ మాస్టర్స్ లక్కు ప్రేమానందరెడ్డి, మనోహర్ రెడ్డి, కిషోర్, నాయుడు, దస్తగిరి భాష, రామయ్య, వేణు ధ్యానం, ఆధ్యాత్మిక విలువల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే ఇంద్రమ్మ, ఇంద్రాణి ప్రత్యేక అతిథులుగా హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. రెండో రోజు కూడా శిక్షణ కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ నందీశ్వరాలయంలో వైభవంగా శ్రీ శాకాంబరీ ఉత్సవాలు

**మహిళల సామూహిక కుంకుమార్చన.. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**





**వేంపల్లె,జూలై29.అక్షరటైమ్స్:-** ఆషాఢ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని నందిపల్లి గ్రామంలోని శ్రీ నందీశ్వరాలయంలో శ్రీ పార్వతీ అమ్మవారిని శ్రీ శాకాంబరీ దేవిగా వైభవంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, ధాన్యాలతో సుందరంగా అలంకరించడంతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ దివ్య అలంకారాన్ని దర్శించేందుకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. కుటుంబ సౌఖ్యం, ఆయురారోగ్యం, ఐశ్వర్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ శాకాంబరీ దేవి ప్రకృతి, పంటల సమృద్ధి, ప్రజల శ్రేయస్సుకు ప్రతీక అని పేర్కొన్నారు. ఉత్సవ విజయవంతానికి సహకరించిన దాతలు, భక్తులు, గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి దాతల దాతృత్వం మరువలేనిది

**కల్యాణ వేదిక నిర్మాణానికి రూ.30 వేల విరాళం**

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**



**వేంపల్లె,జూలై29.అక్షరటైమ్స్:-** ఆలయాల అభివృద్ధికి దాతల దాతృత్వం మరువలేనిదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు స్థానిక పట్టణంలోని గాండ్ల వీధిలో వెలసిన శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో అమెరికాలో స్థిరపడిన ప్రవాస భారతీయుడు, తన చిన్ననాటి స్నేహితుడు తొండమనాటి సుభాష్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ, స్వామివారి కల్యాణోత్సవాల నిర్వహణ కోసం నిర్మించనున్న కల్యాణ వేదికకు తొండమనాటి సుభాష్ తన వంతు సహాయంగా రూ.30 వేల నగదు విరాళం అందించడం అభినందనీయమన్నారు. సముద్రాలు దాటి విదేశాల్లో స్థిరపడినా భారతీయులు సనాతన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ తమ సొంత ఊరిని, ఆలయాలను మరువకపోవడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ గ్రామాభివృద్ధితో పాటు ఆలయాల అభివృద్ధికి కూడా తోడ్పాటునందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, రంగారెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రవియాదవ్, సురేష్, జయప్రకాశ్ రెడ్డి, అంజి నాయక్, ఆలయ వంశపారంపర్య అర్చకులు శేషగిరిరావు, ఆలయ ప్రతినిధి సింగనమల సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కూటమితోనే సంక్షేమ పాలన సాధ్యం







**ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌చార్జి బిటెక్ రవి**

**పలు కుటుంబాలు టిడిపిలో చేరిక**

**వేంపల్లె,జూలై29.అక్షరటైమ్స్:-** టిడిపి కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమ పాలన సాధ్యమని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) అన్నారు. బుధవారం స్థానిక శ్రీరామనగర్, కాలేజీ రోడ్డు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రజల వద్దకు ప్రభుత్వం--ప్రతి ఇంటికి సంక్షేమం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిటెక్ రవి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని బిటెక్ రవి పేర్కొన్నారు. అనంతరం స్థానిక శ్రీరామనగర్ ప్రాంతానికి చెందిన పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఆ పార్టీ యువ నాయకుడు డక్కా రమేష్ ఆధ్వర్యంలో వారికి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి బిటెక్ రవి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకుడు సామకోటి ఆదినారాయణ, మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామముని రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ జగన్నాథ్ రెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇంచార్జి మహమ్మద్, దేవస్థానం చైర్మన్లు వెంకటస్వామి, పీవీ రమణ, నాయకులు ఎద్దుల శేషారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి, తెలంగాణ వలి, గంగాధర్ రెడ్డి, మడక శ్రీనివాసులు, బాలకృష్ణ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వెంకట శివ, రాజానాయక్, పీరాసాహెబ్, జబిబుల్ల తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్య లోకానికి దిశానిర్దేశం చేసిన మహాకవి డా" సి.నారాయణరెడ్డి

**ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు**



**ప్రొద్దుటూరు,జూలై29.అక్షర టైమ్స్:-** ప్రముఖ కవి, జ్ఞానపీఠ పురస్కార గ్రహీత, పద్మభూషణ్ డాక్టర్ సి. నారాయణరెడ్డి జయంతి సందర్భంగా స్థానిక శ్రీరాములపేట వీధిలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో బుధవారం ఘనంగా నివాళుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, డాక్టర్ సి. నారాయణరెడ్డి తెలుగు సాహిత్యాన్ని విశ్వవ్యాప్తంగా చాటిచెప్పిన మహాకవి అని కొనియాడారు. తన సాహిత్య ప్రస్థానంతో తెలుగు భాషకు అపూర్వమైన కీర్తిని తీసుకొచ్చారని, "విశ్వంభర" మహాకావ్యానికి జ్ఞానపీఠ పురస్కారం అందుకోవడం తెలుగు జాతికి గర్వకారణమని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ, అక్షరాలకు ఆత్మను, భావాలకు భాషను అందించి తెలుగు సాహిత్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత సాహితీవేత్త డాక్టర్ సి. నారాయణరెడ్డి అని అన్నారు. ఆయన రచనలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని పేర్కొన్నారు. ఎన్‌టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు డాక్టర్ టి.డి. వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, వేలాది సినీ గీతాలకు చిరస్థాయిగా నిలిచే పదాలను అందించిన గేయకవి, తెలుగు గజల్‌కు సరికొత్త గుర్తింపును తీసుకొచ్చిన సాహితీవేత్త, గొప్ప అధ్యాపకుడు, పరిశోధకుడు, రాజ్యసభ సభ్యుడిగా డాక్టర్ సి. నారాయణరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన సాహిత్య వారసత్వాన్ని భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వక్తలు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బాలిశెట్టి కిషోర్, కె.పీ. ఓబులరెడ్డి, వేమనారాయణ, కిరణ్ తదితర సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

# మట్టిమసీద్ వీధిలో ఇంటింటికీ తెలుగుదేశం



**ప్రొద్దుటూరు,జూలై29.అక్షరటైమ్స్:-** శాసన సభ్యులు నంద్యాల వరద రాజుల రెడ్డి, టీడీపీ యువ నాయకులు నంద్యాల కొండా రెడ్డి ఆదేశముతో 25వ వార్డు లోని మట్టి మసీదు వీధిలో బుధవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలుగు దేశం పార్టీ 25 వ వార్డు ఇన్చార్జి నూరి కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి టీడీపీ ప్రభుత్వం రెండేళ్ళ పాలనలో నమ్మకం, అభివృద్ధి, సంక్షేమము గురించి వార్డు లోని ప్రజలకు తెలియ పరుస్తూ, చైతన్య పర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి హర్ష, ఇస్మాయిల్, నాగరాజు, మౌలా, మహబూబ్ బాషా మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో మిత్ర హోమియో హాస్పిటల్: కామనూరు శ్రీనివాసులురెడ్డి



**కడప,జూలై29.అక్షరటైమ్స్:** గత కొన్ని సంవత్సరాలుగా కడప నగరంలోని విజయ టవర్ క్లాక్ ఎదురుగా ప్రజల విశ్వాసంతో, ఆదరాభిమానాలతో వైద్య సేవలు అందిస్తున్న 'మిత్ర హోమియో హాస్పిటల్' మరియు 'మిత్ర యోగా సెంటర్' లను మరింత విస్తృతమైన, సౌకర్యవంతమైన వాతావరణంలోకి మార్చడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ప్రాంగణ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మారుతీ నగర్‌లోని ప్రెస్ క్లబ్ లైన్, ప్రసన్న ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ నూతన ప్రాంగణాన్ని ప్రముఖులు కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కామనూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మిత్ర హోమియో హాస్పిటల్ ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలను అందరికీ అందుబాటులో ఉండేలా అందిస్తుండటం అభినందనీయమన్నారు. హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆర్. రంగనాథ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవ వేడుకకు విచ్చేసిన ఆత్మీయులకు, మిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సుభాష్, ఏపీ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కిషోర్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ రీజినల్ మేనేజర్ శివ శంకర్ రెడ్డి తదితర ప్రముఖులు, పలువురు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# ముద్దనూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**ఎలినినో ప్రభావం ను తట్టుకునే ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలి**

**రైతులకు కావాల్సిన యూరియా మరియు డిఎపి ఎరువులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి**



**ముద్దనూరు,జూలై29.అక్షరటైమ్స్:-** మండల కేంద్రము అయిన ముద్దనూరులో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎడిఏ కె రామమోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడిఏ కె రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రసం పీల్చే పురుగుల నివారణకు పసుపు రంగు జిగురు అట్టలను పెట్టుకోవాలి అన్నారు. ప్రధానమంత్రి పసల్ భీమాను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగు చేసిన అన్ని పంటలను పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం లబ్ధి పొందాలి అంటే పంట నమోదు తప్పనిసరి అన్నారు. సాగు చేసిన పంటలకు కావాల్సిన యూరియా మరియు డిఎపి ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కంది విత్తనాలు కావాల్సిన రైతులు ఆయా రైతు సేవా కేంద్రలో సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు పి.కన్నా, రైతులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు అభివృద్ధికి కృషి చేయండి: రీజినల్ డైరెక్టర్ నాగరాజు



**ప్రొద్దుటూరు,జూలై29.అక్షరటైమ్స్:-** ప్రజల ఆకాంక్ష మేరకు సంతృప్తికర స్థాయిలో నిబంధనలు ప్రకారం విధులు నిర్వహించాలని రీజినల్ డైరెక్టర్ ఌ అర్బన్ డెవలప్మెంట్ అప్పలెట్ డైరెక్టర్ గుజ్జుల నాగరాజు ప్రొద్దుటూరు కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ కు సూచించారు. అనంతపురం ఆర్.జే.డి కార్యాలయంలో డైరెక్టర్ నాగరాజును మర్యాద పూర్వకంగా కలిసిన కమీషనర్ శ్రీనివాస విశ్వనాథ్ ను ఉద్దేశించి కమీషనర్ కు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆర్.జే.డి మాట్లాడుతూ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవడంతో పాటుగా సకాలంలో సిబ్బంది కార్యాలయం విధులకు హాజరయ్యేలా చూడాలని అన్నారు. వార్డు సచివాలయాలు సందర్శించి సచివాలయం సిబ్బంది పనితనాన్ని మెరుగుపర్చి ప్రజలకు సత్వర సేవలు అందేలా చూడాలని అన్నారు. మున్సిపాలిటీ ఆధీనంలో ఉన్న పెట్రోల్ బంకు నిర్వహణలో అక్రమాలు జరిగి కోటి రూపాయలు పైబడి ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని, సంబంధతి భాద్యులు నుంచి వీలైనంత త్వరగా రికవరీ చేయించాలని ఆర్.జే.డి కమీషనరుకు సూచించారు. త్రాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల నిర్వాహణకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజల, ప్రభుత్వం నుంచి మన్ననలు పొందాలని సూచించారు. కమీషనర్ వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ ఉన్నారు.

# మానవత్వానికి నిదర్శనం


**గుర్తు తెలియని యాచకుడికి అంతిమ వీడ్కోలు**



**ప్రొద్దుటూరు, జూలై 29. అక్షరటైమ్స్:-** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని యాచకుడు అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి బుధవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ ప్రెసిడెంట్ సుబాహన్, అశోక్ కుమార్, సతీష్ , రసూల్, గౌస్ పాల్గొని అంత్యక్రియలను పూర్తి చేశారు. చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సమాజంలో ఎవరూ లేని వారికి కూడా గౌరవప్రదమైన అంతిమ సంస్కారాలు జరగాలని ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు. మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను సంప్రదించ వలసిందిగా కోరారు. 82972 53484, 9182244150.

## మొబైల్స్ షాప్ యజమానుల
# సమస్యలపై ఎమ్మెల్యే కు వినతి




**కడప,జులై29. అక్షర టైమ్స్:-** మొబైల్స్ షాప్ ఓనర్లు,సెల్ మెకానిక్లు ఎదురొక్కంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అందరిక్షేమం కోసం సంఘాన్ని ఏర్పర్చుకొన్నామని అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లయ్య తెలిపారు. బుధవారం నగరంలోని రైతు బజార్ సర్కిల్ నుంచి కడప మొబైల్స్, టెక్నీషియన్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు పెద్ద ఎత్తున ర్యాలీగా ఎమ్మెల్యే ఇంటి వద్ద చేరుకొన్నారు.ఎమ్మెల్యే మాధవి రెడ్డికి, టిడిపి రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ 2024వ సంవత్సరములో మా అసోసియేషన్ రిజిస్టరు చేయించి గుర్తింపు తెచ్చుకు న్నాము. మేము ఆంధ్ర ప్రదేశ్ మొబైల్ షాపు టెక్నిషియన్ అసోసియేషన్ కు అనుసంధానంగా మా అసోసియేషన్ పని చేస్తుంది, ఎవరు కూడా వారి ఇష్టానుసారంగా వ్యాపారం చేయకుండా వారి వల్ల ఇతరులకు ఇబ్బంది కలుగకుండా నిర్ధిష్టమైన రేట్లు ఫిక్స్ చేసి హాటరీల్ సేల్, రిటైల్ షాపులకు తగాదాలు తలెత్తకుండా మా అసోసియేషన్ చూసుకుటుందన్నారు. మా అసోసియేషన్ భవిష్యత్ ప్రణాళికల గురించి ఎమ్మెల్యే కి వివరించడం జరిగిందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మొబైల్ అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు రెహమాన్, వాహబ్, షఫీ ఉల్లా, భాష, నగరం చౌదరి, గణపతి, భరత్ పటేల్,మదన్ ,సురేష్ పటేల్,నరేంద్ర చౌదరి, సభ్యులు పాల్గొన్నారు

## దివ్యాంగ విద్యార్థులకు
# ఉచిత ఉపకరణాలు పంపిణీ



**నందవరం,జూలై29.అక్షర టైమ్స్:-** మండల కేంద్రమైన నందవరం నందు నాన్ భవిత కేంద్రంనకు సంబంధించి మండల ప్రాథమిక పాఠశాల (స్పెషల్ ) నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి శ్రీనివాసులు అధ్యక్షతన సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో నాన్ భవిత విద్యా కేంద్రమునకు సంబంధించి దివ్యాంగ విద్యార్థులకు మండల విద్యాధికారి 2 రఘునాథ్ చేతుల మీదుగా దివ్యాంగ పిల్లలకు ప్రభుత్వం అందించిన ఉచిత ఉపకరణములు అందజేశారు. ఇందులో కంటిచూపు ఉపకరణాలు ఒకరికి, చెవిటి ఉపకరణాలు ఇద్దరికీ, మానసిక వికలాంగు ల ఉపకరణములు ముగ్గురికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రఘునాథ్ 2, స్పెషల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు లు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను, ఉపకరణములను, వికలాంగుల తల్లిదండ్రులు వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు వారిపై వివక్షత చూపకుండా ప్రశాంత వాతావరణంలో వారిని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి 2 రఘునాథ్, ప్రాథమిక పాఠశాల (స్పెషల్) ఎండీ శ్రీనివాసులు, సిఆర్ఎంటి ఉరుకుంద, ఉపాధ్యాయులు మహబూబ్ బాషా, నాగరాజు, నరసన్న, గౌతమి ప్రియదర్శిని, నాన్ భవిత కేంద్రం ఉపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, ప్రశాంత్ కుమార్ తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్క్ స్పేస్‌లో వర్త్‌ఫుల్‌గా..




కంప్యూటర్, ల్యాపీ లేకుండా ఒక్కరోజు గడవడం అసాధ్యం. ఐటీ జాబ్ చేసే ఉద్యోగి.. డిగ్రీ చదివే విద్యార్థి.. స్టార్టప్ నడిపే యువ ఆంత్రప్రెన్యూర్.. ఎవరైనా కావచ్చు. గంటలు గంటలు వాటిపైనే పని. ఈ క్రమంలో చాలామంది గమనించరు గానీ.. శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. మౌస్ ఎక్కువగా వాడటం వల్ల మణికట్టు దగ్గర నల్లగా కాయ కాసేస్తుంది. మోచేయి గుంజడం.. నడుం నొప్పి.. మెడ లాగడం.. కాళ్ల తిమ్మిర్లు ఇలా పలు రకాల సమస్యలు వస్తుంటాయి. వాటిని గమనించకపోతే, పెద్ద అనారోగ్య సమస్యలకు దారి తీయొచ్చు.అందుకే స్మార్ట్‌గా పని చేయాలి. అందుకే ఈ స్మార్ట్ గ్యాడ్జెట్‌లు. వీటిని వాడితే పని ప్రశాంతంగా సాగిపోతుంది! ప్రయత్నించి చూడండి.

### మోచేతికి మంచి సపోర్ట్

చేయి లాగడం.. భుజం నొప్పి సమస్యలకు ఆర్మ్ రెస్ట్ ప్యాడ్‌ను వాడొచ్చు. ఇది చేతికి, భుజానికి మంచి సపోర్ట్ ఇస్తుంది. దీన్ని టేబుల్, ఆఫీస్ డెస్క్‌కు సులభంగా అమర్చుకోవచ్చు. దీంట్లో ఉండే మెమరీ ఫోమ్ మెత్తగా ఉండి, మన చేతిమీద ఒత్తిడిని తగ్గిస్తుంది. దీంతో మెడ, చేతులు, భుజాల మీద ఎక్కువ స్ట్రెయిన్ పడదు. ఇది వాడేటప్పుడు చాలా సౌకర్యంగా అనిపిస్తుంది. ప్యాడ్‌ను 180 డిగ్రీల్లో ఎటైనా తిప్పుకోవచ్చు. కుడి, ఎడమ చేతులకు అనుకూలంగా దీన్ని మార్చుకోవచ్చు. ఐప్యాడ్‌లపై డ్రాయింగ్స్ వేసేవారికి కూడా చక్కగా ఉపయోగపడుతుంది. దీన్ని బ్యాగులో పెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ఎప్పుడైనా అవసరం లేకపోతే పక్కకు తిప్పి పెట్టుకోవచ్చు.

**ప్యాడ్ ధర రూ.999**

**దొరుకు చోటు:** https://bit.ly/3VoXy8m

**కాళ్ల తిమ్మిర్లకు చెక్**

**19**

ఇంటి నుంచి పని చేసేవారికి, ఆఫీసులో గంటల తరబడి కూర్చునే వారికి ఎర్గోనామిక్ ఫుట్‌రెస్ట్ చక్కని ఆప్షన్. వెన్ను, కాళ్లకు మంచి సపోర్ట్ ఇస్తుంది. కూర్చునే భంగిమ మెరుగుపడుతుంది. పాదాలు, కాళ్లు, వెన్నుకు సరైన సపోర్ట్ దొరుకుతుంది. కుర్చీలో కూర్చుని కాళ్లు దీనిపైన పెట్టుకోవచ్చు. ఈ ఫుట్‌రెస్ట్‌ను మనకు నచ్చిన విధంగా మార్చుకోవచ్చు. ఎత్తును ఆరు రకాలుగా అడ్జస్ట్ చేసుకునే వీలుంది. సోఫా మీద కూర్చున్నప్పుడు కూడా చక్కగా వాడుకోవచ్చు. ఫుట్‌రెస్ట్ మధ్యలో ఉన్న 'మసాజ్ రోలర్స్'తో పాదాలను మసాజ్ చేసుకోవచ్చు కూడా. స్టాండ్ కింద ఉన్న యాంటి స్లిప్ ప్యాడ్స్.. ఫుట్‌రెస్ట్ జారకుండా పట్టుకుంటాయి. సైజు చిన్నగా ఉండటంతో ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు.

**ఫుట్‌రెస్ట్ ధర రూ.1549**

**దొరుకు చోటు:** https://bit.ly/4p7aCNw

**మణికట్టు పట్టు తప్పకుండా!**

**20**

కంప్యూటర్, ల్యాప్‌టాప్.. దేనిపై పని చేస్తున్నా మౌస్ వాడకం అనివార్యం. ఈ క్రమంలో చేతి మణికట్టు నొప్పి, కీళ్ల సమస్యలు మామూలే. ఈ ఇబ్బంది నుంచి బయటపడేందుకు రిస్ట్ రెస్ట్ ప్యాడ్స్‌ను వాడొచ్చు. ఈ జెల్ మెమొరీ ఫోమ్ ప్యాడ్స్ ఎలాంటి నొప్పి లేకుండా ఎక్కువసేపు పనిచేసేందుకు ఉపయోగపడతాయి. ఇవి చేతికి చక్కని సపోర్ట్ ఇస్తాయి.


# ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం




దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని అన్నారు విద్యావేత్త కొఠారి. ఆయన చెప్పినట్టు దేశ భవిష్యత్తు బాగుండాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి. కానీ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు కూడా అందడం లేదు. ముఖ్యంగా విద్యార్థినులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుండటం శోచనీయం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో టాయిలెట్స్ కొరత ప్రధానమైనది. ఇటీవల విడుదలైన యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యూడైస్) 2024-2025 నివేదిక కూడా ఇదే విషయాన్ని నొక్కిచెప్పింది. ఈ సమస్య విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, వారి విద్యాభ్యాసంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నది. యూడైస్ నివేదిక ప్రకారం.. తెలంగాణలో మొత్తం 29,421 కో-ఎడ్యుకేషన్ పాఠశాలలున్నాయి. ఇందులో దాదాపు 1,752 పాఠశాలల్లో బాలికలకు టాయిలెట్స్ లేకపోవడం మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. 1,100 పాఠశాలల్లో టాయిలెట్స్ ఉన్నప్పటికీ అవి నిరుపయోగంగా మారాయి. ఈ సమస్య బాలికలకే పరిమితం కాలేదు. బాలురు కూడా ఇదే దుస్థితిని ఎదుర్కొంటున్నారు. సుమారు 4,069 పాఠశాలల్లో బాలురకు టాయిలెట్స్ లేవు. 1,400 పాఠశాలల్లో ఉన్నప్పటికీ నిరుపయోగమే. ప్రభుత్వ పాఠశాలల పట్ల సర్కారు నిర్లక్ష్యాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. టాయిలెట్స్ లేకపోవడంతో చాలా మంది విద్యార్థినులు నీళ్లు తాగేందుకు జంకుతున్నారు. ఆరుబయట టాయిలెట్స్‌కు వెళ్లాల్సి వస్తుందనే భయంతో విద్యార్థినులు నీళ్లు తాగడం మానేస్తున్నారు. దీని వల్ల విద్యార్థినులు డీహైడ్రేషన్, మూత్ర సంబంధిత సమస్యల బారినపడుతున్నారు. ముఖ్యంగా బాలికలు యుక్త వయసులో ఉన్నప్పుడు వ్యక్తిగత పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. సరైన టాయిలెట్స్ లేని కారణంగా వారు పాఠశాలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదు. రుతుస్రావ సమయంలో వారి కష్టాలు వర్ణనాతీతం. చాలామంది పాఠశాలలకు గైర్హాజరవుతున్నారు. ఇది వారి విద్యాభ్యాసానికి పెద్ద అడ్డంకిగా మారుతున్నది.

బాలికల డ్రాపౌట్స్‌కు ఇది కూడా ఒక కారణం. విద్యార్థినులే కాదు, ఉపాధ్యాయినులూ ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు భద్రత, భోజనం, ఆరోగ్యం కల్పించాలి. కానీ, ఇవేవీ రాష్ట్రంలో అమలు కావడం లేదని యూడైస్ నివేదికను చూస్తే అర్థమవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాల పిల్లలే ఎక్కువగా చదువుకుంటారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తే ఈ వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసినట్టే విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకున్న ముఖ్యమంత్రే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలకు బాధ్యత వహించాలి. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తే విద్యారంగం సమస్యలు పరిష్కారమైనట్టేనని భావిస్తున్న ప్రభుత్వ ఆలోచన విధానం మారాలి. విద్యారంగానికి బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించకపోవడమే ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడానికి ప్రధాన కారణం. తాము అధికారంలోకి వస్తే విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చాక 7.57 శాతం నిధులే కేటాయించి పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేసింది. విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకున్న ముఖ్యమంత్రే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలకు బాధ్యత వహించాలి. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తే విద్యారంగం సమస్యలు పరిష్కారమైనట్టేనని భావిస్తున్న ప్రభుత్వ ఆలోచన విధానం మారాలి. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించినప్పుడే విద్యారంగం సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమవుతాయి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల నాయకులతో చర్చలు జరిపినట్టే.. పాఠశాలలు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలతోనూ ప్రభుత్వాలు చర్చలు జరపాలి. అప్పుడే క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు పాలకులకు తెలుస్తాయి. తద్వారా ఆ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. పాఠశాలల్లో టాయిలెట్స్ లేకపోవడం వల్ల విద్యార్థినుల ఆత్మగౌరవానికి భంగం కలుగుతున్నది. పాఠశాలల్లో సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. టాయిలెట్స్ సమస్యను పరిష్కరించకపోతే, అది విద్యావ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడమంటే భవిష్యత్తు తరాల ఆరోగ్యంతో చెలగాటమాడటమే కాదు, విద్యను నిర్లక్ష్యం చేయడమే. పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి. విద్యార్థి సంఘాలతోపాటు విద్యావేత్తలు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

# తుంటికి తక్షణ రక్షణ.. శస్త్రచికిత్సలో అత్యాధునిక పద్ధతులు







**సర్జరీ తర్వాతి రోజే నడిచే వెసులుబాటు**

తుంటి ఎముకలుసాధారణంగా చాలా బలంగా ఉంటాయి. అంటే ఈ తుంటి ఎముకలు అంత సులువుగా దెబ్బతినవు. యుక్త వయసు వారిలో ఏదైనా పెద్ద ప్రమాదాల్లో గాయాలకు గురైనప్పుడు తప్ప తుంటి ఎముకలు విరగడం అన్నది జరగదు. నడుచుకుంటూ ప్రమాదవశాత్తు కింద పడటం, మెట్లు దిగుతూ జారిపడిన సందర్భాల్లో సాధ్యమైనంత వరకు తుంటి విరగదు. కానీ, వయసు పైబడిన వారిలో అంటే 60-70 ఏండ్లు దాటిన వారి పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంటుంది. అలా నడుస్తూ కిందపడినా తుంటి ఎముక విరిగే ప్రమాదం ఉంటుంది. దీనికి కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనం కావడమే పెద్ద వయసులో తుంటి ఎముక దెబ్బతింటే వాళ్లు కూర్చున్న చోటు నుంచి, పడుకున్న చోటు నుంచి పైకి లేవలేరు. నడవ లేరు కూడా! తుంటి ఎముక విరిగిన వారికి సరైన చికిత్స అందించకపోతే వాళ్లు మంచానికే పరిమితమవుతారు. దీనివల్ల శరీరంలో కదలికలు లేకపోవడంతో కొత్త రోగాలు పలకరిస్తాయి. అయితే ఇలాంటి రోగులకు గతంలో చికిత్స చేయాలంటే కూడా వయసు కారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యేవి. వాటిని అధిగమించి చికిత్స అందించేలోపు రోగులు ప్రాణాపాయస్థితిలోకి వెళ్లే పరిస్థితి ఉండేది. కానీ, ఇప్పుడు అలాంటి సమస్యలను అధిగమించేందుకు అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని చెబుతున్నారు ఆర్థో వైద్య నిపుణులు. సర్జరీ జరిగిన మరుసటి రోజే రోగి లేచి స్వతహాగా నడవవచ్చుంటున్నారు. తుంటి ఎముక శస్త్ర చికిత్సలో వచ్చిన అత్యాధునిక వైద్య పద్ధతులు ఏమిటి? వాటి వల్ల రోగికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం. యుక్తవయసు వారిలో కంటే 60-70 ఏండ్లు దాటిన వృద్ధుల్లో ఎముకలు చాలా బలహీనంగా ఉంటాయి. దీనికి ప్రధాన కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోతూ ఉంటుంది. ఇలా ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోవడాన్నే వైద్య పరిభాషలో 'ఆస్టియోపొరోసిస్' అంటారు. దీనివల్ల వృద్ధులు నడుస్తూ కిందపడిపోయినా లేక తేలికపాటి గాయాలైనా కూడా వారిలో ఎముకలు విరిగిపోయే ప్రమాదం ఎక్కువ. ముఖ్యంగా వృద్ధులు నడుస్తూ కాలు జారి కింద పడటం, లేదా తట్టు తగిలి పడటం, బాత్రూమ్‌లో జారి పడటం లాంటివి జరిగినప్పుడు వారిలో తుంటి ఎముక విరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

01

### ప్రాణాల మీదికి..

సాధారణంగా తుంటి విరిగిన రోగులు మంచానికే పరిమితమవుతారు. సకాలంలో శస్త్రచికిత్స చేయకపోతే వారు లేచి నడవలేరు, కూర్చోలేరు. దీంతో శరీరంలో కదలికలు లేక, మంచానికే పరిమితమవుతారు. దీనివల్ల బెడ్‌సోర్స్ వచ్చి, రోగి మరింత బలహీనమవుతాడు. శరీరంలో కదలికలు లేకపోవడంతో జీవక్రియలు నిలిచిపోయి గుండె, కాలేయం, ఊపిరితిత్తులు లాంటి ప్రధాన అవయవాల పనితీరు మందగించి రోగి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది.

### అన్నీ కలిసొస్తేనే..

తుంటి ఎముక విరిగినప్పుడు గతంలో జరిపే శస్త్రచికిత్సల్లో ఇంప్లాంట్స్‌ను వేసి ఎముకలను అతికించేవారు. అయితే వయసు కారణంగా రోగి ఎముకలు బలహీనంగా ఉండటం వల్ల తుంటి ఎముక డొల్లగా మారి, ఇంప్లాంట్‌కు వేసిన స్క్రూలు ఊడిపోవడం, ఎముక మళ్లీ విరిగిపోవడం జరిగి శస్త్రచికిత్సలు విఫలమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. అంతే కాకుండా రోగికి శస్త్రచికిత్స చేయాలంటే అందుకు సంబంధించిన కొన్ని ప్రాథమిక వైద్యపరీక్షలు చేయాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా గుండె పరీక్ష, బీపీ, షుగర్, కాలేయం, కిడ్నీ తదితర అవయవాల పనితీరుకు సంబంధించిన పరీక్షలు చేయాల్సి ఉంటుంది. అయితే వృద్ధుల్లో చాలామందికి కొన్ని అనారోగ్య సమస్యలు ఉండటం వల్ల%ోౌ% ముందుగా వాటికి చికిత్స చేయాల్సి వచ్చేది. అన్నీ కుదురుకున్న తరువాతే తుంటికి శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చేది. దీంతో పుణ్యకాలం కాస్తా గడిచి.. రోగి ఆరోగ్యం మరింత దెబ్బతినేది. కొన్ని సందర్భాల్లో శస్త్ర చికిత్స చేసేలోపే రోగి మృత్యువాతపడేవాడు. వీటన్నింటినీ అధిగమించడానికి హిప్ ఫ్రాక్చర్ సర్జరీల్లో అత్యాధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి.

### ఆధునిక చికిత్సా పద్ధతులు

తుంటి ఎముక విరిగిన రోగులకు అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. అందులో ముఖ్యంగా 5 విధానాలు ఉన్నాయి. 1. టైమ్ టు థియేటర్ 2. కాంప్రహెన్సివ్ ఆర్థో జరియాట్రిక్ కేర్ 3. అనస్తీషియా అండ్ పెయిన్ మేనేజ్‌మెంట్ 4. అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్ 5. అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్

### టైమ్ టు థియేటర్

తుంటి ఎముక విరిగిన రోగికి నిర్ణీత సమయంలో చికిత్స అందించాలి. అంటే 48 గంటల్లో శస్త్రచికిత్స చేయాలి. ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన ఆధునిక పద్ధతిలో రోగికి వేరే ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, వాటికి చికిత్స అందిస్తూనే మరో పక్క తుంటికి శస్త్రచికిత్స చేస్తారు. ఇలా చేయడం వల్ల రోగికి వైకల్యంతోపాటు ప్రాణాపాయం తగ్గినట్లు పలు అధ్యయనాల్లో వెల్లడైంది. కాంప్రహెన్సివ్ ఆర్థో జరియాట్రిక్ కేర్ : వయసు పైబడిన వారిలో ఏదో ఒక అనారోగ్య సమస్య ఉండటం సర్వసాధారణం. అందుకని ఆధునిక పద్ధతిలో జరియాట్రిషన్ పర్యవేక్షణలో శస్త్రచికిత్సకు ముందు, సర్జరీ సమయంలో, ఆ తరువాత కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వయసురీత్యా ఉన్న అనారోగ్య సమస్యలకు చికిత్స అందించడం జరుగుతుంది. అనస్తీషియా, పెయిన్ మేనేజ్‌మెంట్ : తుంటి విరిగిన రోగులకు తీవ్రమైన నొప్పి ఉంటుంది. రోగులు అటూ, ఇటూ కదల్లేని పరిస్థితి. దీనివల్ల అప్పటికే ఉన్న గుండె సమస్యలు లేదా కిడ్నీ, కాలేయ సమస్యలు వంటివి మరింత తీవ్రమవుతాయి. అందుకని పెయిన్ రిలీవింగ్ పద్ధతులైన ఫేసియా, ఇలియకా బ్లాక్, రీజినల్ బ్లాక్ చికిత్స అందించడం జరుగుతుంది. దీనివల్ల రోగిలో నొప్పిని తగ్గించడంతో పాటు నొప్పి నివారణ కోసం అందించే మందుల డోస్‌ను తగ్గించడం జరుగుతుంది. ఇలా ఔషధాల డోస్ తగ్గించడంతో దుష్ప్రభావాలు కూడా తగ్గుతాయి.

### అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్

తుంటి ఫ్రాక్చరైన రోగి మంచానికే పరిమితమవడం ఒకప్పటి మాట. ఇప్పుడు ఆ అవసరం లేదు. సర్జరీ జరిగిన రెండో రోజు నుంచే రోగి అటూ ఇటూ కదలడం, లేచి నిలబడటం, నడవటం లాంటివి చేయవచ్చు. ఫిజియోథెరపిస్టుల సహకారంతో రోగిని కచ్చితంగా నడిపించడమే ఈ అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్.

### సెకండరీ ప్రివెన్షన్

తుంటి ఆపరేషన్ తరువాత రోగి బాగానే నడుస్తున్నాడు కదా అని నిర్లక్ష్యం చేస్తే రెండో వైపు తుంటి విరిగే అవకాశం ఉంటుంది. ఎందుకంటే వయసు వల్ల వచ్చే ఆస్టియోపొరాసిస్ వల్ల ఎముకలు బలహీనపడతాయి. అందుకని సర్జరీ తరువాత ఆస్టియోపొరాసిస్ చికిత్స తప్పనిసరి. దీని వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి.


### అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్

అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్‌లో రెండు పద్ధతులు ఉన్నాయి. 1.ట్రామాసిమ్ 2. డ్యూయల్ మొబిలిటీ హిప్ రీప్లేస్‌మెంట్

1. ట్రామాసిమ్ పద్ధతి : సాధారణ పద్ధతిలో అయితే సర్జరీ చేసేటప్పుడు బలహీనమైన ఎముకను ఇంప్లాంట్ (రాడ్)తో బిగిస్తారు. అయితే సర్జరీ తరువాత రోగి నడిచేటప్పుడు ఈ ఇంప్లాంట్ కదలికకు గురై చికిత్స విఫలమయ్యే అవకాశాలు ఎక్కువ. అందుకని ట్రామాసిమ్ పద్ధతిలో ఎముకను ఇంప్లాంట్ కదలకుండా గట్టిగా పట్టుకునే విధంగా బోన్ సిమెంట్‌ను ఇంజక్ట్ చేస్తారు. దీని వల్ల ఎముక, ఇంప్లాంట్, సిమెంట్ కలిసి ఒక బలమైన నిర్మాణంగా మారుతుంది. ఫలితంగా శస్త్రచికిత్స జరిగిన రెండో రోజు నుంచే లేచి నడిచే విధంగా రోగి బరువును శస్త్రచికిత్స చేసిన ఎముక మోయగలుగుతుంది.

2. డ్యూయల్ మొబిలిటీ హిప్ రీప్లేస్‌మెంట్ : వృద్ధులు కిందపడి గాయాలైనప్పుడు కొన్ని సందర్భాలలో తుంటి ఎముక పూర్తిగా దెబ్బతింటుంది. అలాంటప్పుడు తుంటి మార్పిడి చేయాల్సి వస్తుంది. అయితే సాధారణంగా తుంటి మార్పిడి చేసినప్పుడు కృత్రిమ కీళ్లు తొలగిపోయే అవకాశం ఉంటుంది. అదే డ్యుయల్ మొబిలిటీ పద్ధతిలో అయితే ఇలా కృత్రిమ కీళ్లు తొలగిపోయే అవకాశాలు చాలా తక్కువ.

# ఆర్ఎస్‌వీ ఇన్‌ఫెక్షన్ అంటే..



పిల్లల పెంపకం మా అన్నయ్య పాపకు తొమ్మిది నెలలు. వారం రోజుల క్రితం బాగా దగ్గు, జలుబు, జ్వరం వచ్చింది. మూడు రోజుల తర్వాత ఎగపోత మొదలైంది. న్యుమోనియా అనుకొని హాస్పిటల్‌కి తీసుకెళ్లాం. వైద్యులు న్యుమోనియా కాదన్నారు. అయిదు రోజులు హాస్పిటల్‌లో ఉన్నాం. ఆర్ఎస్‌వీ ఇన్‌ఫెక్షన్ వల్ల ఇలా అవుతున్నదని చెప్పారు. అసలు ఆర్ఎస్‌వీ అంటే ఏమిటి? దానిని టీకాలతో నివారించలేమా? రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్ (ఆర్ఎస్‌వీ) వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్‌ని 'బ్రాంకియోలైటిస్' అంటారు. ఇది ఏడాదిలోపు చిన్న పిల్లల్లో ఎక్కువగా వస్తుంది. పెద్దలకూ రావొచ్చు. కానీ, సాధారణ జలుబులాగా ఉంటుంది. వయసు ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఒకటి, రెండేళ్ల పిల్లల్లో దాదాపు పది రోజులు ఇన్‌ఫెక్షన్ ఉంటుంది. మూడు నాలుగు రోజుల తర్వాత దీని లక్షణాల తీవ్రత పెరుగుతుంది. దగ్గు, జలుబు, జ్వరంతో ఖంగు ఖంగుమని ఏకధాటిగా దగ్గుతుంటారు. కొంతమంది పిల్లల్లో ఆయాసం వస్తుంది. ఆక్సిజన్ లెవెల్ తగ్గుతుంది. మూడు నాలుగు రోజులు అలా ఉండి తగ్గుతుంది.